క్లుప్తంగా

నేడు మహా పుష్పయాగం

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం రాత్రి 7 గంటలకు నారాయణస్వామికి, శ్రీదేవి, భూదేవి సమేత మహావిష్ణువు ఉత్సవ మూర్తులకు మహాపుష్పయాగం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ గణపం రమణారెడ్డి, చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ తెలిపారు.

7న గంధ మహోత్సవం



గంధ మహోత్సవ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దర్గా కమిటీ, నాయకులు

పామూరు: స్థానిక సీఎస్‌పురంలో రోడ్డులోని హజరత్ సుబాని 47వ ఉరుసు గంధ మహోత్సవం ఈ నెల 7వ తేదీ గురువారం రాత్రి నిర్వహించనున్నట్లు దర్గా కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా శనివారం దర్గావద్ద కమిటీ సభ్యులు గంధ మహోత్సవ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ గంధహోత్సవంలో గంధం పంపిణీ, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభ్యులు షేక్.హాజీగౌస్, కోడిగుంపల నాయబ్‌రసూల్, షేక్.మీరామొహిద్దీన్, ఖాజారహంతుల్లా, పులి నాయబ్, ఫత్తు మస్తాన్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్, పెన్నులు అందజేత

సీఎస్‌పురం(పామూరు): కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పలువురు విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో పాఠశాల హెచ్ఎం ఎస్.తిరుపతయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల కెమిస్ట్రీ అధ్యాపకుడు వల్లూరి సాంబశివరావు సొంత నిధులతో ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు పీఎంసీ చైర్మన్ ఇరగని మాధవరావు చేతులమీదుగా అందజేశారు.

మిచాంగ్ తుఫాన్‌పై అప్రమత్తం



టంగుటూరు: మండలంలో మిచాంగ్ తుఫాను ప్రభావం వలన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అప్రమత్తమైనట్లు తహసీల్దార్ సంజీవరావు శనివారం అన్నారు. రానున్న రెండు, మూడు రోజుల్లో మండలంలోని వెలగపూడి, తాళ్ళపాలెం, తేటుపురం, పసుకుదురు, అనంతవరం, పుల్లారెడ్డిపాలె గ్రామాల్లో తుఫాను ప్రభావం వలన మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు, సంబంధిత అధికారుల ఫోను నంబర్లను ఆ గ్రామ పంచాయతీలో నమోదు చేసి సహాయ చర్యలు తీసుకుంటామన్నారు.


ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నాయకులు

వెలిగండ్ల: ఇంటింటికీ మంచినీరు ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్ సీపీ నాయకుడు వై నాగూర్‌యాదవ్ అన్నారు. మండలంలోని గోకులంలో జలజీవన్ మిషన్ పథకం కింద రూ. 31 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శనివారం భూమిపూజ చేశారు. నాయకులు టి.దేవసహాయం, టి.నాని, యెలికె నారాయణ, బత్తుల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు సాయం



అనాథ పిల్లలకు సాయం చేస్తున్న సభ్యులు

కనిగిరి రూరల్: సాయి కృష్ణా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు దుస్తులు, బియ్యం, నగదును శనివారం పంపిణీ చేశారు. పట్టణంలోని 9వ వార్డులోని, కాశిరెడ్డి కాలనీలోని అనాథ పిల్లలకు సాయం చేసి మానవత్వం చాటారు. దివ్యాంగుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు దోసలపాటి నర్సయ్య, నాయకులు పాలూరి వెంకటేశ్వర్లు, ఎస్‌కే నాగూర్‌బీ, మద్దిశెట్టి భారతి పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

టంగుటూరు: వాహనదారులు నియమనిబంధనలు పాటించాలని ఎస్సై ఖాదర్‌బాషా అన్నారు. టంగుటూరులో శనివారం ప్రమాదరహిత దినం సందర్భంగా అవగాహన కల్పించారు. టంగుటూరులోని జాతీయ రహదారికి ఇరువైపులా రొడ్డుకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించారు.



ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని ఎమ్మెల్యే, ఎన్జీరంగా వర్సిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని చల్లగిరిగిల్ల సచివాలయం పరిధిలోని గులుగులూరి వారి పల్లి, కొత్తపల్లి, చల్లగిరిగిల్ల ఎస్సీ కాలనీల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి ఇంటా లక్షల రూపాయల లబ్ధి చేకూరినట్లు చెప్పారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందచేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హత కల్గిన ప్రతి ఒక్కరినీ జల్లెడ పట్టి మరీ సంక్షేమ ఫలాలు అందచేసినట్లు చెప్పారు. టీడీపీ హయాంలో కేవలం పచ్చ చొక్కాల వారికే సంక్షేమ పథకాలు వచ్చేవని గుర్తు చేశారు. 600 హామీలను ఇచ్చిన వాటిని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను చంద్రబాబు నిలువునా మోసం చేశాడన్నారు. చంద్రబాబు, దత్తపుత్రు పవన్ కళ్యాన్‌లు మాయ మోటలతో మోసం చేసేందుకు వస్తున్నారని వారిని నమ్మొద్దన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. సంక్షేమ లబ్ధిదారులంతా వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యే బుర్రా ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి, బుక్‌లెట్‌ను అందచేశారు. తొలుత గులుగులూరి రమణారెడ్డి, గుండపనేని బాలకృష్ణా చౌదరి, పెన్నా కళావతి, నుసుం బాలచెన్నయ్య, పట్నం దేవసాయం, మాలీ యాదవ్, హానెస్ట్, కత్తి యాదవ్, యోగి, రాజు స్థానిక నాయకులు ఎమ్మెల్యే బుర్రాకు స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, మోహన్ రావు, మల్లయ్య, నాగేశ్వరరావు, తుమ్మగుంట సర్పంచ్ ఓబులేసు, మాజీ ఎంపీటీసీ జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బూత్‌లో మెజార్టీ రావాలి



పార్టీ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: రానున్న ఎన్నికల్లో ప్రతి బూత్‌లో వైఎస్సార్ సీపీకి మెజార్టీ వచ్చేలా పార్టీ శ్రేణులు పకడ్బందీగా ప్రణాళికతో పనిచేయాలని ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్సిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో శనివారం వెలిగండ్ల మండలం మోటుపల్లి పంచాయతీ నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించి, వారిని చైతన్య వంతులను చేయాలన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలన్నారు. సంక్షేమ లబ్ధిదారులంతా ఫ్యానుగుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాలని తెలిపారు. బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాపై సమగ్ర నివేదికలు తయారు చేసుకోవాలని సూచించారు. సమన్వయంతో పనిచేసి ఓటర్ల చేర్పులు, మార్పులపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎంపీటీసీ నాగం వెంకట గురవయ్య, సర్పంచ్ గాలి తిరుపతిరెడ్డి, చిన్న వెంకటయ్య, ముక్కు కృష్ణారెడ్డి, ముక్కు శ్రీనివాసులరెడ్డి, మాదాసు చెంచయ్య, గాలి వెంకటేశ్వరరెడ్డి, చల్లగాలి దావీదు, కోనేటి వెంకటేశ్వర్లు, నాగం వెంకట పిచ్చయ్య, ముక్కు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

అల్లూరయ్య మృతి పార్టీకి తీరనిలోటు



చిల అల్లూరయ్య మృతదేహానికి వాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని చెర్లోపల్లి గ్రామ సచివాలయ కన్వీనర్, మండల వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కామనబోయిన చిన అల్లూరయ్య (55) మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే ర్బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. గత 32 రోజులుగా చికిత్స పొందుతూ ఒంగోలు రిమ్స్‌లో శుక్రవారం మృతిచెందిన అల్లూరయ్య మృతదేహాన్ని శనివారం మండలంలోని చెర్లోపల్లెలోని ఆయన స్వగృహానికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా ఆయన మృతదేహాన్ని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్, ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు సందర్శించి భౌతికకాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అల్లూరయ్యకు నివాళులర్పించిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, యూత్ మండల అధ్యక్షుడు మేడబోయిన అటేలయ్య, కమ్మనేతి వెంకటేశ్వర్లు, అద్దంకి రమణయ్య, పులిమి ఆదినారాయణ, జీసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, బొర్రాజు రమణయ్య,పందిళ్ల ఎల్లయ్య పలువురు ఉన్నారు.

దొంగే దొంగన్నట్లుగా ఉంది

● ఎమ్మెల్యే స్వామిపై వైఎస్సార్‌సీపీ నాయకుల మండిపాటు



పొన్నలూరులో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పొన్నలూరు: మండలంలోని పలు గ్రామాల్లో కౌలు రైతులకు మంజూరు చేసిన కార్డుల్లో అవకతవకలు జరిగినట్లు కొండపి ఎమ్మెల్యే బాలవీరాంజనేయ స్వామి, టీడీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం దారుణమని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు పేర్కొన్నారు. కౌలు రైతుల కార్డుల మంజూరులో వైఎస్సార్ సీపీ నాయకుల హస్తం ఉందని ఎమ్మెల్యే స్వామి, టీడీపీ నాయకుల చేసిన ఆరోపణలను ఖండిస్తూ శనివారం పొన్నలూరులో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో నీరు చెట్టు, ఉపాధి హామీ, మరుగుదొడ్ల నిర్మాణ పనుల్లో అడ్డగోలుగా ప్రభుత్వ నిధులు దోచుకున్న ఎమ్మెల్యే స్వామి, టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ నాయకులపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. గత నాలుగేళ్లగా మండలంలో మంజూరు చేసిన 423 కౌలు రైతు కార్డులను ఈ ఏడాది ఇచ్చినట్లు చూపించి కాలం చెల్లిన మాటలు మాట్లాడుతున్నారన్నారు. టీడీపీ సానుభూతి పరులకు సైతం కౌలు రైతుల కింద ప్రభుత్వం నుంచి అన్ని రకాల పథకాలు పొందారన్నారు. కౌలు కార్డుల మంజూరులో ఎవరో చేసిన చిన్న పొరపాటును వైఎస్సార్ సీపీ నాయకులకు అంటగట్టి అసత్య ప్రచారాలు చేయడం ఎమ్మెల్యే స్వామి చేతగాని మాటలకు నిదర్శణమన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, పిల్లి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ అనుమోలు శివయ్య, గొర్రెపాటి మహేష్, ముళ్ళమూరి వెంకటేశ్వర్లు, వెన్నపూస శ్రీనివాసులరెడ్డి, కుంకు మాల్యాద్రి, పెరుగు కోటేశ్వరరావు, కాటూరి రంగారావు, కల్లూరి మాల కొండయ్య, ముత్తంగి మహేష్ పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప విగ్రహ ప్రతిష్ట



చిరికూరపాడుఅయ్యప్ప దేవాలయంలో..

జరుగుమల్లి: మండల పరిధి లోని చిరికూరపాడు గ్రామం లో అయ్యప్ప స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట శనివారం అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో జరిగింది. అయ్యప్ప స్వామి మూల విరాట్టు ని ప్రతిష్టాచార్యులు గూడలి కృష్ణ చైతన్య శర్మ శైవాగమ ప్రవర వేద మంత్రాలతో ప్రతిష్టించారు.

నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి



పొగాకు పంటను పరిశీలిస్తున్న ఏఓ స్వర్ణలత

టంగుటూరు: రైతులు తుఫాను కారణంగా రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారి స్వర్ణలత సూచించారు. ఎం. నిడమానూరు, పొందూరు గ్రామాల్లో రబీ సీజన్లో సాగు చేసిన శనగ, పొగాకు పంటలను శనివారం పరిశీలించి తగు సూచనలు అందించారు.

క్రీడలతో నాయకత్వ లక్షణాలు



క్రికెట్ టోర్నమెంటు ప్రారంభిస్తున్న డాక్టర్ బత్తుల

సింగరాయకొండ: క్రీడల వలన యువతలో నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక ఏఆర్‌సీ అండ్ జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో శనివారం ప్రకాశం క్రికెట్ లీగ్ మాగుంట టి 10 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, తనయుడు మాగుంట రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఈ టోర్నమెంటు నిర్వహించడం శుభపరిణామమని కొనియాడారు. రిబ్బన్ కట్ చేసి టోర్నమెంటు ప్రారంభించి టాస్ వేశారు. మాజీ కొండపి ఏఎంసీ చైర్మన్ రావూరి ప్రభావతి క్రికెట్ ఆడి అందరిని అలరించారు. మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారాయణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవి కుమార్‌రెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షుడు శీలం రాము, షేక్ సలీం బాషా, కిషోర్, షేక్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి



యాత్రలో మాట్లాడుతున్న ఎంపీడీఓ లలిత

హనుమంతునిపాడు: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కె.లలిత అన్నారు. మండలంలోని ఉమ్మనపల్లి, హనుమంతాపురం గ్రామాల్లో శనివారం వికసిత భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎంపీడీఓ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం కిషాన్, ప్రధానమంత్రి అవాస్ యోజన, స్వచ్ఛభారత్ మిషన్, జలజీవన్ మిషన్, సాయిల్ హెల్త్‌కార్డులు, కిషాన్ క్రెడిట్ కార్డులు, ఉజ్వల యోజన, స్కిల్ ఇండియా మిషన్, మిషన్ ఇంద్ర ధనుష్, పీఎం జన్‌ధన యోజన తదితర పథకాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఓ క్రిష్టారావు, ఏఈఓ శ్రీకాంత్, సర్పంచ్‌లు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, కె. చిన్న మరియమ్మ, ఏఓ గోపీక్రిష్ణ, రమణయ్య, వీఆర్వో సుబ్బారావు, డాక్టర్‌సందీప్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు



కనిగిరి ర్యాలీలో పాల్గొన్న అధికారులు



హెచ్‌ఎంపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న డ్వాక్రా సంఘాల సభ్యులు

హనుమంతునిపాడు: బాల్య వివాహాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని వెలుగు ఏపీఎం నారాయణ అన్నారు. బాల్య వివాహాల నియంత్రణలో భాగంగా శనివారం మండలంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలతో ఎన్నో అనర్థాలు ఉన్నాయన్నారు. భవిష్యత్‌లో ఎదురయ్యే నష్టాలు, కష్టాలపై విద్యార్థులు, అంగన్‌వాడీలు, డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు. వెలుగు సిబ్బంది, సీసీలు, డ్వాక్రా సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైకేపీ ఏరియా కోఆర్డినేటర్ కత్తి కళ్యాణ్ అన్నారు. స్థానిక ఐకేపీ కార్యాలయంలో శనివారం సెర్ప్, వైఎస్సార్ క్రాంతిపథం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వైకేపీ ఏరియా కో ఆర్డినేటర్ కత్తి కళ్యాన్ మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీలు అనేక సమస్యలు ఎదుర్కొటున్నారన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వ శాఖలు, అధికారులు, స్వచ్ఛంధ సంస్థలు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం జీవరత్నం, సీసీలు జిలానీ, శ్రీను, బాషా, సుబ్రహ్మణ్యం, వజ్రమ్మ, మండల సమాఖ్య అధ్యక్షురాలు నాగలక్ష్మి, పారాలీగల్ వంటీర్లు, వివిధ సంస్థల ప్రతినిధులు కిరణ్‌కుమార్, మంద్రు రమేష్, నవకుమార్, పాల్గొన్నారు.

మహిళలపై హింసను పూర్తిగా అరికట్టాలి



మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి రమాదేవి

పామూరు: మహిళలపై జరుగుతున్న హింసాకర ఘటనలను పూర్తిగా అరికట్టాలని, ప్రభుత్వాలు ఆ దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో శనివారం ఐద్వా మండల కమిటీ సమావేశం జి.భానుమతి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా కంకణాల రమాదేవి మాట్లాడుతూ సమాజంలో రోజు రోజుకి మహిళలపై పెరిగిపోతున్న హింసకు వ్యతిరేకంగా డిసెంబర్ 10 మానవహక్కుల దినోత్సవం వరకు హింస వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఐద్వా సయ్యద్ షమ్మి మండల కార్యదర్శి షేక్.ఖాదరున్నీసా, ఐద్వా నాయకురాళ్లు జి.కొండమ్మ, కే.ధనలక్ష్మి, షేక్.మస్తాన్‌బీ, సయ్యద్ రమీజా, అంకమ్మ, అంజలి, పలువురు ఐద్వానాయకులు, మహిళలు పాల్గొన్నారు.

అమిగోస్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం



దుప్పట్లు పంపిణీ చేస్తున్న చైర్మన్, కమిషనర్

కనిగిరి రూరల్: అమిగోస్ ఫౌండేషన్, ప్రభుత్వ ఉన్నతపాఠశాల పూర్వపు విద్యార్థుల సేవలు ప్రశంసనీయమని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక వాసవీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు శనివారం దుప్పట్లు, 50 కేజీల బియ్యం, 5కేజీల కందిపప్పు, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, ఎంఈఓ జి.సంజీవిలు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు సేవాహిత కార్యక్రమాల్లో భాగస్వామ్యులు కావడం అభినందనీయమన్నారు. అమిగోస్ ఫౌండేషన్ సేవానిరతిని కొనియాడారు. ఫౌండేషన్ అధ్యక్షులు టి.అంజిబాబు, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు, సభ్యులు గంటా ప్రతాప్, హరిబాబు, నారాయణ, ప్రభుదాస్, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణకు మొక్కలు నాటాలి



మొక్కలు నాటుతున్న అధ్యాపకులు

ఉలవపాడు: కాలుష్యనియంత్రణకు మొక్కలు నాటాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జిలానీబాషా అన్నారు. జాతీయకాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని బతికించాలని తెలిపారు. ప్రస్తుతం కాలుష్యం అంతర్జాతీయంగా పెద్ద సమస్యగా మారిందని, భవిష్యత్ తరాలు గుర్తించి మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం లాంటివి చేయాలని అన్నారు. కళాశాలలో మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోపీచంద్ ప్రకాష్, తోపాటు అధ్యాపకులు, విద్యార్థుళు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థ సేవలు మరువలేనివి



రాష్ట్ర అవార్డు తీసుకుంటున్న గ్రాండ్ సంస్థ డైరెక్టర్ శివప్రసాదు

మద్దిపూడి: ఎయిడ్స్ వ్యాధి పట్ల గ్రాండ్ స్వచ్ఛంద సంస్థ చేసిన సేవలు మరువలేనివని ఏపీఎస్ఏసీఎస్ పీడీ కుమార్ అన్నారు. ప్రకాశం జిల్లాలోని పొదిలి గ్రాండ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్స్ డైరెక్టర్ బరూరి శివ ప్రసాదు సేవలను గుర్తించి రాష్ట్ర అవార్డు పొందడం అభినందనీయమని కొనియాడారు. శనివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర అవార్డును ఏపీ ఎస్ఎస్‌సీఏస్ పీడీ కుమార్ చేతుల మీదుగా మండలంలోని గుండ్లసముద్రం గ్రామ వాసి అయిన బరూరి శివ ప్రసాదుకు అందజేశారు. బరూరిశివప్రసాదు మాట్లాడుతూ తనకు ఈ సేవా పురస్కారం రావడాన్ని ఉద్దేశించి నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు, ఉన్నతాధికారులకు పేరుపేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



వార్డుల్లో పర్యటిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 12వ వార్డులో శనివారం సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా చైర్మన్ గఫార్, కౌన్సిలర్ శ్రీరాం సతీష్‌లు పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. అనంతరం పట్టణంలోని పదో వార్డులో రేషన్‌పంపిణీని చైర్మన్ పరిశీలించారు. తూనికల్లో తేడాలు వచ్చి, అక్రమాలకు పాల్పడిన ఉపేక్షించేది లేదన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీరామ్ సతీష్, దాసరి మురళీ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

హాస్టల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలి



పొన్నలూరులో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

పొన్నలూరు: మండల కేంద్రమైన పొన్నలూరులోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం నిర్మాణానికి స్థలం కేటాయించాలని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, కొండాబత్తిన మాధవ రావు కోరారు. స్థానిక తహసీల్దార్ శ్రావణ్‌కుమార్‌ను కలిసి శనివారం వినతి పత్రం అందజేశారు. అద్దె భవనంలో సరైన వసతులు లేకపోవడం వలన ప్రతి ఏటా విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోందన్నారు. స్పందించిన తహసీల్దార్ హాస్టల్ నిర్మాణానికి స్థల కేటాయింపుకు కృషి చేస్తామన్నారు. పార్టీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు చేయండి

సింగరాయకొండ: జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి ఒక్కరికీ పని కల్పించేలా పనులు గుర్తించి అభివృద్ధి చేయాలని గ్రామ సర్పంచ్ తాటిపర్తి వనజ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శనివారం సిబ్బందితో చర్చించారు. జాన్ కిషోర్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

వీసీపల్లి: మిచౌంగ్ తుఫాను పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికల నేపథ్యంలో ప్రతి గ్రామంలో ఒక కమిటీ వేయాలని గ్రామ కార్యదర్శులకు సూచించామన్నారు. కమిటీలో సర్పంచ్, ఏఎన్ఎం, అంగన్‌వాడీ కార్యకర్త, ప్రభుత్వేతర సంస్థలు, సహాయ కమిటీలు, పంచాయతీ కార్యదర్శి ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా ప్రాంతాలు దెబ్బతిన్నా, వర్షం నీరు నిలబడినా కమిటీ సభ్యులు చర్యలు తీసుకుంటారన్నారు.